PUBLIC NOTICE

Public is hereby informed that my clients are interested in purchasing immovable property being Agricultural Land admeasuring Acres 3-22 Guntas comprising of (a) Acres 0-03 Guntas in Survey No. 88/2/2; (b) Acres 0-03 Guntas in Survey No. 88/2/1; (c) Acres 0-03 Guntas in Survey No. 88/3/1; (d) Acres 0-03 Guntas in Survey No. 88/3/2; (e) Acres 0-06 Guntas in Survey No. 89/ /2/3/2; (f) Acres 0-06 Guntas in Survey No. 89/ /2/3/1; (g) Acres 0-06 Guntas in Survey No. 89/ /2/2/1; (h) Acres 0-06 Guntas in Survey No. 89/ /2/2/2; (i) Acres 0-10½ Guntas in Survey No. 90/1/2; (j) Acres 0-10 Guntas in Survey No. 90/1/1/2; (k) Acres 0-10½ Guntas in Survey No. 90/2/2; (l) Acres 0-10 Guntas in Survey No. 90/2/3; (m) Acres 0-01 Guntas in Survey No. 90/1/1/1; (n) Acres 0-01 Guntas in Survey No. 90/2/1; (o) Acres 0-02½ Guntas in Survey No. 91/ /3/2; (p) Acres 0-01 Guntas in Survey No. 91/ /3/1; (q) Acres 0-01½ Guntas in Survey No. 91/ /2/1; (r) Acres 0-02 Guntas in Survey No. 91/ /2/2; (s) Acres 0-00½ Guntas in Survey No. 93/ 1/1/1/1; (t) Acres 0-02½ Guntas in Survey No. 93/ 1/1/1/2; (u) Acres 0-10½ Guntas in Survey No. 93/ 1/2; (v) Acres 0-10 Guntas in Survey No. 93/ 1/1/2; (w) Acres 0-12½ Guntas in Survey No. 93/ 2/1; (x) Acres 0-11 Guntas in Survey No. 93/ 2/2; (y) Acres 0-01½ Guntas in Survey No. 95/ /1/1; (z) Acres 0-03 Guntas in Survey No. 95/ /1/2; (aa) Acres 0-02½ Guntas in Survey No. 95/ /2/2; (ab) Acres 0-00½ Guntas in Survey No. 95/ /2/1/1; and (ac) Acres 0-01½ Guntas in Survey No. 95/ /2/1/2, situated at Gopularam Village, Maharajpet Grampanchayath, Shankarapally Mandal, Ranga Reddy District. The boundaries of the Scheduled Property are as follows : Boundaries of Survey Nos 90/Part & 93/Part - Acres 2.10 GuntasNorth : Land of SomalingamSouth : Land of T. Krishna Reddy East : Land of T. Satyanarayana Reddy West : Land of T. Narasimha Reddy Boundaries of Survey Nos 95/Part - Acres 0.09 GuntasNorth : Land of M. MadhaviSouth : Land of M. MadhaviEast : Land of T. Narasimha Reddy West : Land of T. Narasimha Reddy Boundaries of Survey Nos 88/Part - Acres 0.12 GuntasNorth : KattaSouth : Land of Sy. No. 89/PartEast : Land of T. Satyanarayana Reddy West : Land of T. Narasimha Reddy & OthersBoundaries of Survey Nos 91/Part - Acres 0.07 GuntasNorth : Land in Sy. No. 89/PartSouth : Land in Sy. No. 91/Part of N. Ramulu & N. VittalEast : Land of T. Satyanarayana Reddy West : Land in Sy. No. 93Boundaries of Survey Nos 89/Part - Acres 0.24 GuntasNorth : Land in Sy No. 88South : Land in Sy No. 91East : Land in Sy. No. 89/PartWest : Land of T. NeighboursThe Public is hereby informed that any person having any right, title, claim or interest of whatsoever nature in relation to the above property or any portion thereof or objections to the above transaction are hereby called upon to file their objections to the undersigned with supporting documents within 15 (fifteen) days from the date of this notice. If no such objections are received, it would be deemed that no person/s other than the owners have any right, title, claim or interest over the schedule property and that all subsisting rights, title, claims and interest over the schedule property will be deemed to have been waived.

N.V.Sumanth, Advocate
INDUS LAW FIRM,
6-3-533-535,Villa No.7, Pavani Villas, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad-500082 Ph: 9849265550

ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కె.వేణుగోపాల్ తదితరులు

ప్రజాస్వామిక శక్తులు బలోపేతం కావాలి

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 27 : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలం భిస్తున్న విధానాలపై పోరాటాలు చేసేందుకు ప్రజాస్వామిక శక్తులు బలోపేతం కావాల్సిన అవసరం ఉన్నదని పలువురు వక్తలు అన్నారు. ఆలిండియా ప్రొగ్రెసివ్ ఫోరం (ఏఐపీఎఫ్) ఆధ్వర్యంలో కేఎల్. మహేంద్ర రచించిన 'ఫాసిజం మూలాలు' పుస్తకావిష్కరణ మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా వీక్షణం సంపాదకుడు కె.వేణుగోపాల్, ఏఐపీఎఫ్ నేత మర్ల సోమసుందర్, రచయిత పింగళి చైతన్య, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ మాట్లాడుతూ.. దేశంలో ఫాసిజం జడలు విప్పి నాట్యం చేస్తున్నదని, ఎక్కడ అధికారం, సంపద ఉంటుందో అక్కడ ఫాసిజం ఉంటుందని అన్నారు. ఫాసిజానికి మూలం హైందవ హిందూ బ్రాహ్మణ సంస్కృతి అని ఆరోపించారు. విద్య, రాజకీయాల్లో మతం ఉండవద్దని, లౌకికవాద మంటేనే అసమానతలు లేని సమానత్వాన్ని సూచించేదన్నారు. ఫాసిజం ఉనంత కాలం పెట్టుబడి దారి వ్యవస్థ విధానం ఉంటుందని, ప్రజాస్వామిక వాదులు సంఘటితమై ఫాసిజం మూలాలను ధ్వంసం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు స్కైలాబ్ బాబు, అన్వర్‌పాషా, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్‌ను వేధిస్తున్న ఢిల్లీ సైబర్‌ఛీటర్ అరెస్ట్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలతో బాలికలకు ఫ్రెండ్ షిప్ రిక్వెస్ట్ పంపి, నమ్మి స్నేహం చేసిన వారిని బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఢిల్లీ వాసిని సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. 29 ఏండ్ల వయసున్న నిందితుడు నగరానికి చెందిన ఒక బాలికకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపి.. మొదట స్నేహంగా చాటింగ్ చేశాడు. ఆ తరువాత ప్రొఫైల్ ఫొటోలతో మార్ఫింగ్ ఫొటోలు తయారు చేశాడు. తన సెల్‌ఫోన్‌కు రిచార్జీ చేయాలని, లేదంటే నీ ఫొటోలు సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేస్తానంటూ బెదిరించాడు. మొదట ఒకసారి తన బంధువుతో సెల్‌ఫోన్ రీచార్జీ చేయించిన బాధితురాలికి, అదేపనిగా వేధించడంతో ఆమె సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న ఏసీపీ చాంద్‌భాషా నేతృత్వంలోని ఇన్‌స్పెక్టర్ సైదులు బృందం దర్యాప్తు చేపట్టింది. నిందితుడు ఢిల్లీ వాసిగా గుర్తించిన పోలీసులు.. అతడిని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు.

సెలబ్రిటీ క్రికెట్ మ్యాచ్‌కు పటిష్ట బందోబస్తు

రాచకొండ సీపీ, తరుణ్‌జోషి

సమీక్షా సమావేశంలో రాచకొండ సీపీ తరుణ్ జోష్, ఇతర పోలీసు అధికారులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 27(నమస్తే తెలంగాణ): ఉప్పల్ స్టేడియంలో మార్చి ఒకటో తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే టీ 20 సెలబ్రిటీ క్రికెట్ లీగ్- 2024 మ్యాచ్‌కు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు రాచకొండ సీపీ తరుణ్‌జోషి తెలిపారు. ఫిబ్రవరి 17వ తేదీన ప్రారంభమైన పదో ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్- 2024 పోటీల్లో భాగంగా మార్చి 1వ తేదీ నుంచి ఉప్పల్‌లో ఈ పోటీలు జరుగనున్నాయని సీపీ తెలిపారు. ఇందులో భాగంగా బందోబస్తుపై డీసీపీలు, అదనపు డీసీపీలు తదితర సిబ్బందితో నేరేడ్‌మెట్‌లోని పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సీపీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వివిధ భాషలకు చెందిన సినిమా తారలు పాల్గొనే ఈ సెలబ్రిటీ క్రికెట్ పోటీలు చూసేందుకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుందని, అందుకు తగ్గట్టుగా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీ సూచనలు చేశారు. టికెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులను సమన్వయం చేసుకోవాలన్నారు. స్టేడియంలో కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకే ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీలు పద్మజ, కరుణాకర్, అరవింద్ బాబు, ఏసీపీలు శ్రీధర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, నరేశ్‌రెడ్డి, నరేందర్ గౌడ్, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణువర్ధన్ ఇందూరి తదితరులు పాల్గొన్నారు.

తాళం పగులగొట్టి.. ఇంట్లో చోరీ

ఘటనా స్థలంలో వివరాలు సేకరిస్తున్న ఏసీపీ నరేశ్‌రెడ్డి

చర్లపల్లి, ఫిబ్రవరి 27 : తాళం పగులగొట్టి, ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కుషాయిగూడ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సాయిప్రకాశ్‌గౌడ్ కథనం ప్రకారం.. కమలానగర్‌లో నివాసి బీబీ. సుబ్రహ్మణ్యం రిటైర్డ్ ఉద్యోగి. అతడు కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 25న ఇంటికి తాళం వేసి కాశీ తీర్థయాత్రలకు వెళ్లాడు. దీంతో ఎదురుగా ఉండే హరినారాయణ మూర్తి రెండు రోజులుగా సుబ్రహ్మణ్యం ఇంటిని గమనిస్తున్నాడు. మంగళవారం ఉదయం చూడగా.. సుబ్రహ్మణ్యం ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. తాళం కూడా పగులగొట్టి ఉండటంతో ఆందోళనకు గురైన హరినారాయణ మూర్తి లోనికి వెళ్లి చూడగా.. ఇంట్లోని వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. కుషాయిగూడ పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు వచ్చి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. కాశీలో ఉన్న సుబ్రహ్మణ్యంతో మాట్లాడిన పోలీసులు.. భద్రపరిచిన నగలు, నగదు గురించి ఆరా తీశారు. ఇంట్లో 20 తులాల బంగారు నగలు చోరీకి గురైనట్టు సుబ్రహ్మణ్యం సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

భవానీనగర్‌లో..

భవానీనగర్‌లోని సెక్యూరిటీ ఏజెన్సీ కార్యాలయంలో కూడా దుండగులు చోరీకి యత్నించినట్లు పోలీసులు పేర్కొన్నారు. కార్యాలయంలో ఎలాంటి నగదు, నగలు చోరీ జరగలేదన్నారు. ఘటనా స్థలాన్ని మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఏసీపీ నరేశ్‌రెడ్డి, కుషాయిగూడ ఇన్స్పెక్టర్ మహేశ్‌కుమార్ సందర్శించి, సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

హోంగార్డుపై దాడి ఘటనలో..

సినీ నటి సౌమ్య కోసం గాలింపు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 27 : హోం గార్డుపై దాడి చేసిన ఘటనలో నిందితురాలిని గుర్తించారు. దాడికి పాల్పడింది సినీ నటి సౌమ్య అని తేలింది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని కళింగ జంక్షన్‌లో ఈ నెల 24న రాత్రి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హోంగార్డు విఘ్నేష్‌పై జాగ్వార్ కారులో రాంగ్‌రూట్‌లో వచ్చిన ఓ మహిళ దురుసుగా ప్రవర్తించి, దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. కారు నడిపిన మహిళ సినీనటి సౌమ్యా జాను అని గుర్తించారు. ఆమెకు ఫోన్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా, స్విచ్ఛాఫ్ వచ్చింది.

దీంతో ఆమె ఇంటికి వెళ్లి నోటీసులు అందజేసేందుకు ప్రయత్నించగా.. అందుబాటులో లేదు. ఇదిలా ఉండగా.. ఓ సోషల్ మీడియా చానల్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను మెడికల్ షాపులో మందులు తీసుకునేందుకు రాంగ్ రూట్‌లో రావాల్సి వచ్చినట్లు అంగీకరించారు.

అయితే, అక్కడ విధుల్లో ఉన్న హోంగార్డు తనను దూషించడం వల్లే తాను అతడిని తిట్టానని పేర్కొన్నారు. తనను ఇప్పటి వరకు పోలీసులు విచారణకు పిలువలేదని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

FINANCIAL SERVICES

★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311538

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

PLOT FOR SALE

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కడ్తాల్ Nr. ఫార్మాసిటీ దగ్గరలో DTCP అప్రూవ్డ్ వెంచర్ గజం: 9,990/- యాదాద్రికి సమీపంలో గజం: 5,490/-, 8,990/- (DTCP), యాదాద్రి దగ్గరలో DTCP Rs. 8,990/-. 25% పేమెంట్ చేసిన వారికి అన్ని వెంచర్లకు 10 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9908305232. NT-319707

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-319744

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కొడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

HOUSE FOR SALE

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

WANTED

jobs Apply Now!

★సెక్యూరిటీ గార్డ్స్ M/F ASO, కంప్యూటర్ ఆపరేటర్, హౌస్‌కీపింగ్, ఆఫీస్ బాయ్, ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్ మియాపూర్. రూమ్ ఫ్రీ. 15-30 వేలు, ఏజ్: 50 ఇయర్స్ లోపు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-313895

WANTED

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-Par

★పెట్టుబడి లేకుండా రోజుకు 4 గంటలు పని చేసి నెలకు 30 వేలపై సంపాదన కొరకు Insurance, Chits, Real Estate Agents, House Wifes, Rtd., Freshers also. M/F, P/F. సంప్ర: 9392164556. NT-319367

★Urgent Wanted: నూతనంగా ప్రారంభించనున్న Pre-Primary / Play School, MES కాలనీ, అల్వాల్ నందు పని చేయుటకు Female Centre Head / Teachers కావలెను. Contact: 9666282266. NT-96727

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319447-All

CHANGE OF NAME

★I, MOHAMMED MOHSINA BANU, D/o. N Durga Prasad, R/o. Aakruthi Infra Homes, Beerapanagar, Quthbullapur, Hyderabad, have Changed My Name to NAVEDURI DURGA BHAVANI for all purposes. NT-10270

★I, OSALE SAVITHA, D/o. Osale Laxman, R/o. 43-277, Hanuman Nagar, Moula-Ali, Malkajgiri, Hyderabad, Telangana (Cell-6303087065). Changed My Name after Marriage as VEMULA SAVITHA, W/o. Vemula Srinu for all Records purpose. NT-553

★I, SAMA SARITHA REDDY, W/o. S.Srikanth Reddy, R/o. H.No. 1-132, Shanthi Nagar, Kalvancha. I Changed My Name from SARITHA DAKA REDDY to SAMA SARITHA REDDY as per Aadhar. NT-319850

LOST

★I, CHILAKAMMARRI VIJAYA, W/o. C.Venkata Charyulu, R/o. H.No. 11-20-32/214, Kranthi Harika Apts., HUDA Complex, L.B.Nagar, Saroornagar, Ranga Reddy Dist-35, T.S. has Lost My Sale Deed Doc.No. 1652 of 1980, SRO Uppal, while travelling at Tarnaka. If found, please Ph: 8125368095. NT-96722

★I, NALLURI VIJAY KUMAR, S/o. Nalluri Raja Rao, R/o. H.No. 8-3-945, Flat No. 507, Sri Nilaya Estates, Yellareddyguda, Ameerpet, Hyderabad, T.S, while I was shifting My Residence from Sri Residency, Ameerpet to NR Towers, Yellareddyguda, My passport bearing No. G3814407 got misplaced, which is Lost beyond My recovery. If found, pls. Call: 9866365488. NT-311963

★I, GOPAGONI KARTHIK, S/o. Gopagoni Ashok, Age: 32 Yrs., Occ: Pvt. Employee, R/o. H.No. 5-46, Narmetta, Jangoan-506 167, TS. I Lost My Original Passport bearing No. T9195828, while travelling at Kalyan Nagar, Borabanda, Hyderabad on 19-02-2024. If anybody found, please Contact: 9949926035. NT-311965

★I, YARRAMADA MALLIKARJUN REDDY, S/o. Satyanarayana Reddy, R/o. H.No. 2-14-152, Flat No. 302, Vinayaka Heights, Uppal, R.R. Dist.-039, TS. I have Lost My Passport B.No. M5680200 while I'm travelling from Marriguda to EC Nagar, Cherlapally on 30-12-23. If found, please Contact: 9160160123. NT-311365

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ఒప్పందములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

The General public hereby inform that my client, **Sri Nallapu Ramaiah,** S/o. Late N.Veeraiah, Aged about: 79 yrs, Occ: Retired employee, R/o. H.No: 2-109, Ibrahimpatnam (PO), Krishna District, Andhra Pradesh. Adhaar Card No.9581 5774 7722, on Dt: 09-01-2024, morning about at 10:30 am, my client while travelling from Khairatabad to Nallakunta (Nallakunta Police Station Limits) by Auto, when I was reached my destination at Nallakunta, I could not able to find my documents, The Documents were in the name of **Velpati Venkata Nageshwara Brahmam,** S/o. Late V.Krishna Brahmam and **Nallapu Ramaiah,** S/o. Late N.Veeraiah Vide Deed of Sale deed No. **1514 of 2004,** Regd at SRO SR Nagar. The said original documents were lost while travelling and in spite of his efforts but he could not trace out the same. My client lodged complaint in concerned Police station in this regard. If anyone found or seen Documents, please handover or inform to the below mentioned address.

Sd/- **V.V.N.SWAMY,** Advocate
Office at Flat No. 102, Jai Chaitanya Heights, Saibaba Colony, Kukatpally, Hyderabad - 500072, T.S
Swamyadvocate8824@gmail.com
Mobile No.8328521751

వాహనాల దొంగల ముఠా అరెస్టు

ముఠా వివరాలను వెల్లడిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్, ఏసీపీ శంకర్

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 27: ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న ఓ ముఠాను సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్టు చేశారు. సుల్తాన్ బజార్ పీఎస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ రావుల గిరిధర్, ఏసీపీ శంకర్, ఇన్స్పెక్టర్ కె.మత్తు వివరాలు వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ పల్నాడు జిల్లాకు చెందిన గుంజి రామాంజనేయులు, గోగుల గోపాల కృష్ణ, షేక్ కాసిన పల్లి భాషా ఓ ముఠాగా ఏర్పడ్డారు. నగరంతో పాటు జిల్లాల్లో ద్విచక్ర వాహనాలను తస్కరించి.. కింగ్‌కోఠిలో విక్రయిస్తున్నట్లుగా విచారణలో తేలిందన్నారు. ఇటీవల కాచిగూడ చౌరస్తాలో చేపట్టిన తనిఖీల్లో ముగ్గురు కలిసి దొంగిలించిన రెండు బైకులపై కింగ్‌కోఠి వైపు వెళ్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు చూపకపోవడం, పొంతనలేని సమాధానాలు చెప్పడంలో పోలీసులు విచారించగా నేరాలు అంగీకరించారు. నగరం, సూర్యాపేట జిల్లాలో వాహనాలు చోరీ చేసినట్లు వెల్లడించారు. నిందితులు రాత్రి సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ.. బయట ఉన్న వాహనాలను ఎంపిక చేసుకుని.. ఇగ్నిషన్‌తో బ్యాటరీని కనెక్ట్ చేసి చోరీకి పాల్పడుతున్నారు. దొంగిలించిన వాహనాలను ఎంజీబీఎస్ బస్ స్టేషన్ సమీపంలోని పార్కింగ్ స్థలంలో ఉంచి.. అక్కడి నుంచి కింగ్‌కోఠికి తరలించి విక్రయిస్తున్నారు. ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడని, అతడిని కూడా త్వరలోనే పట్టుకుంటానని డీసీపీ తెలిపారు.

మంత్రి సీతక్క కాన్వాయ్ వద్ద యువకుడు హల్‌చల్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 27 : రాష్ట్ర మంత్రి సీతక్క కాన్వాయ్ వెళ్తుంటే ఓ యువకుడు హల్‌చల్ చేశాడు. మంగళవారం ప్రజాభవన్ వద్ద ఈ ఘటన జరిగింది. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. నాచారంలోని మల్లాపూర్‌కు చెందిన యోహాన్ మంగళవారం ప్రజాభవన్ వద్దకు వచ్చాడు. అంతలోనే మంత్రి సీతక్క కాన్వాయ్ వెళ్తుండగా, బిగ్గరగా అరుస్తూ కారు వద్దకు వెళ్లాడు. దీంతో కారు ఆపిన మంత్రి.. అతని గోడు వినేందుకు ప్రయత్నించారు. అయితే, అతను తడబడుతూ మాట్లాడటంతో పోలీసులు పక్కకు పంపించి వేశారు. దీంతో కాన్వాయ్ వెళ్లిపోయింది. అనంతరం అతడికి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి వదిలివేశారు.

డూప్లికేట్ కీ సాయంతో.. కారు దొంగతనానికి యత్నం

నిందితుడిని పోలీసులకు అప్పగించిన స్థానికులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 27: కారును చోరీ చేసేందుకు ఓ దొంగ వినూత్న పద్ధతిని ఎంచుకున్నాడు. రోజుల తరబడి పార్కింగ్ చేసి ఉన్న కారును ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించి కటకటాల పాలయ్యాడు. ఖైరతాబాద్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు కథనం ప్రకారం... ఖైరతాబాద్ ప్రేమ్‌నగర్ నివాసి ఎ. లియాన్ డీక్రూజ్ వ్యాపారి. తన ఇంటి ముందు బొలెరో కారును పార్క్ చేశాడు. కొంత కాలంగా ఆ కారు నిరుపయోగంగా ఉంది. ఇదిలా ఉండగా.. గుర్తుతెలియని ఓ వ్యక్తి ఇద్దరి సాయంతో కారు డోర్ తెరిచాడు. దానిని స్టార్ట్ చేసే క్రమంలో స్థానికులు గమనించి, యజమానికి సమాచారమిచ్చారు. దీంతో ఆ ముగ్గురిని ఖైరతాబాద్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో.. ప్రధాన నిందితుడు యూపీకి చెందిన అబుజర్ అబ్బాస్ (27)గా గుర్తించారు. కారు డోర్‌ను తెరిచేందుకు ఆన్‌లైన్‌లో డూప్లికేట్ కీ మేకర్స్ నంబర్‌ను సంపాదించిన ప్రధాన నిందితుడు వారిని పిలిచాడు. వారితో కారు డోర్ తెరిపించాడు. ఇక కారు స్టార్ట్ చేసే లోగా స్థానికులు ఆపి ప్రశ్నించారు. వెంటనే యజమానికి ఫోన్ చేసి పిలిపించారు. ముగ్గురిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సినీ, సామాజిక వేత్త విజయ్‌వర్మకు ఆటా ఆహ్వానం..

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 27: సినిమా రంగంలో నటుడిగా, దర్శక నిర్మాతగానే గాక.. గ్రామ స్వరాజ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న విజయ్ వర్మ పాకలపాటిని ప్రతిష్టాత్మక అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా)